W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



# వరంగల్

4-2-2026




## ఏఐసీసీ అధ్యక్షుడిని కలిసిన వరంగల్ ఎంపీ

న్యూఢిల్లీలో మల్లికార్జున ఖర్గే ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా పార్టీ సీనియర్ నాయకురాలు ఎర్రబెల్లి స్వర్ణను ఏఐసీసీ అధిష్ఠానం నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో కలిసి ఎర్రబెల్లి స్వర్ణ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.




## హన్మకొండలో సేనోటు డ్రగ్స్ అవగాహన కార్యక్రమం

ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా హనుమకొండ లోని జాక్రియా ఫంక్షన్ హాల్ లో “సే నో టు డ్రగ్స్”యువతను మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి దూరంగా ఉంచడం, సమాజంలో మాదక ద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన విష్ణురెడ్డి. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, ఈగల్ టీమ్ ఎస్పీ గిరిధర్, ఏసీపీ హనుమకొండ నరసింహ రావు, ఎంఈఓ నెహ్రూ నాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీప్తి, ఎక్సైజ్ ఆఫీసర్ రమ్య, ఎస్సై సతీష్,లు కిషోర్,పాల్గొన్నారు.





## యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు

ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా హనుమకొండ లోని జాక్రియా ఫంక్షన్ హాల్ లో “సే నో టు డ్రగ్స్”యువతను మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి దూరంగా ఉంచడం, సమాజంలో మాదక ద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన విష్ణురెడ్డి. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, ఈగల్ టీమ్ ఎస్పీ గిరిధర్, ఏసీపీ హనుమకొండ నరసింహ రావు, ఎంఈఓ నెహ్రూ నాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీప్తి, ఎక్సైజ్ ఆఫీసర్ రమ్య, ఎస్సై సతీష్,లు కిషోర్,పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కి ధీటుగా వరంగల్ అభివృద్ధి

## వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- త్వరలో ఎంజిఎం హాస్పిటల్ ప్రారంభం
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సీఎం శంకుస్థాపన
- ఎమ్మెల్యేలు, మేయర్ జిల్లా కలెక్టర్ల తో మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష



వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగాపని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా అభివృద్ధిపై దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్‌ను అభివృద్ధి పరచాలన్న కృత నిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలులో వేగం పెంచాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.

మహా వరంగల్ బ్యూరో



# డ్రగ్స్‌కు అడ్డుకట్ట వేద్దాం యువత భవితకు భరోసా నిద్దాం

## వరంగల్ సెంట్రల్ జోన్ డీసిపి ధార కవిత



**మహా వరంగల్ బ్యూరో:** మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేసి యువత భవితకు భద్రత భరోసా ఇవ్వాలని వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి దారా కవిత అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణ విద్యార్థులకు మంగళవారం దేశాయిపేట లోని సికేఎం డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ డిసిపి మాట్లాడుతూ నార్కోటికి డ్రగ్స్, గాంజా, హెరాయిన్ తదితర మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. ఇటీవల కాలం లో హై స్కూల్, కళాశాల విద్యార్థులు లక్ష్యంగా పెంచుకొని చాక్లెట్లు, బిస్కెట్లు తదితర తినుబండారాల రూపంలో మత్తు పదార్థాలు యువతకు విక్రయిస్తున్నారని తెలిపారు. ఇటీవల రైల్వే స్టేషన్ లో మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ముఠాను పట్టుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉం డాలని ఒకసారి వాటికి అలవాటు పడిన వారు బానిసలుగా మారి తమ జీవితాలను కోల్పోయే ప్రమాదం ఉందని వీటికి దూరంగా ఉండాలని సూచించారు. తెలంగాణ ఈగిల్ ఫోర్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఇంతేజార్ గంజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ షకూర్ మాట్లాడుతూ నేరాల అదుపులో తెలంగాణ పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారని మాదక ద్రవ్యాల ముఠాలను అదుపులోకి తీసుకొని విచారిస్తే దేశ యువతను నార్కోటిక్ ఉగ్రవాదం ఉచ్చు లోకి కొన్ని విదేశీ శక్తులు కుట్రలు చేస్తున్నాయని దీనితో కేంద్ర ప్రభుత్వం నషా ముక్త భారత్ పేరుతో యువతను చైతన్యం చేస్తుం దని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వాడకాన్ని ఉక్కు పాదంతో అణచి వేయాలని తెలంగాణ పోలీసు శాఖకు ఆదేశాలు అందాయని తెలిపారు. వరంగల్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నార్కోటిక్ ట్రక్స్ను అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా యూనిఫామ్ లేని పోలీసులు గాని భావించి డ్రగ్స్ కు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసిన 1908 లేదా 100 కు కాల్ చేసి చెప్పాలని కోరారు. సికేఎం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. ధర్మారెడ్డి మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఎలాంటి తిను బండారాలు ఇచ్చిన విద్యార్థులు తీసుకోవద్దని మత్తు పదార్థాలకు ఎవరు ఎట్టి పరిస్థితుల్లోనూ అలవాటు పడవద్దు అని డ్రగ్స్ పై పూర్తి అవగాహన కలిగి వాటికి దూరంగా ఉండాలని కోరారు. అనంతరం విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయపాల్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ పి సతీష్, లైబ్రరీ అనిల్, డాక్టర్ భరత్, సూపరిండెంట్ శ్రీనివాస్, సురేష్, కళాశాల ఎన్సిసి విద్యార్థులు, నాగార్జున హై స్కూల్, సంఘమిత్ర హై స్కూల్ గవర్నమెంట్ హై స్కూల్ నుండి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండలో 'సే నో టు డ్రగ్స్' అవగాహన





**హన్మకొండ మహా:** ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా హనుమకొండ లోని జాక్రియా ఫంక్షన్ హాల్ లో ''సే నో టు డ్రగ్స్''యువతను మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి దూరం గా ఉంచడం, సమాజంలో మాదక ద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన విష్ణురెడ్డి. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, ఈగల్ టీమ్ ఎస్పీ గిరిధర్, ఏసీపీ హనుమకొండ నరసింహ రావు, ఎంఈఓ నెహ్రూ నాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీప్తి, ఎక్సైజ్ ఆఫీసర్ రమ్య, ఎస్సై సతీష్,లు కిషోర్,పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, ఒకసారి అలవాటు పడితే బయటపడటం చాలా కష్టమని తెలిపారు. విద్యార్థులు, యువత మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో విద్యార్థులు, యువత స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**హన్మకొండ మహా:** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో యుఆర్ఎస్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కారించాలని టి ఎస్ యూ టి ఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు దూపటి. కిరణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు దశల పోరాటాలలో భాగంగా మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి కేజీబీవీ పాఠశాలలో మండల విద్యా వనరుల కేంద్రంలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కిరణ్ కుమార్ మాట్లాడుతూ కేజీబీవీ, యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, 29 రోజుల సమ్మె కాలానికి వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని, మినిమం టైం స్కేలు వర్తింప జేయాలని, కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ లీవ్ మంజూరు చేస్తూ, నైట్ డ్యూటీలను మినహాయింపు చేసి కేర్ టేకర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ నాయకత్వంలో జరగబోయే జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి పోరాటాలను నిర్వహిస్తుందని సిబ్బంది ఉద్యోగులు అందరూ తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం లోకి రావాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కన్వీనర్ జి.భాస్కరరావు, మండల అధ్యక్షులు రమాదేవి, ప్రధాన కార్యదర్శి టి. నరేష్, మండల కార్యదర్శి కే.వెంకట రమణారెడ్డి, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి స్వప్న, ఉపాధ్యాయులు, సిబ్బంది యం ఆర్ సి సిబ్బంది, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల చదువుల తల్లి సావిత్రిబాయి పూలే



**హన్మకొండ మహా:** బాల సముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిం చారుమొదటగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం మర్రి యాదవ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమ కారిణి తల్లి సావిత్రిబాయి పూలే అని అన్నారు కుల మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని కొనియాడారు. విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన మహనీయురాలు అని తెలిపారు . ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, మేకల బాబు రావు, కో..ఆర్డినేటర్ పులి రజినీకాంత్, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, సల్వాజీ రవీందర్ రావు, నాయకులు మహమూద్ గౌస్ ఖాన్, కోటేశ్వర్ రావు, అఫ్జల్, సంపతి రఘు, మూటిక రాజు యాదవ్, ఆర్ కే నరేంద్ర, వినయ్, దరిగి రమేష్, గద్దెపాటి సాయి కుమార్, సారిక తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**హన్మకొండ మహా:** ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మండ కుమార్ స్వామి(45) గీత కార్మికుడి గా కొనసాగుతూ తన కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. రోజు లాగానే ఆదివారం సాయంత్రం కల్లు తీసేందుకు తాటిచెట్టు ఎక్కిన కుమారస్వామి అదుపుతప్పి కింద పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. రక్తస్రావం అధికంగా ఉండడంతో కుటుంబ సభ్యులు వెంటనే హనుమకొండ లోని బ్లూ లైన్ హాస్పిటల్ లో చేర్చి చికిత్స అందిస్తున్నారు. నిరుపేద కుమారస్వామి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం అందించడంతో పాటు వైద్యానికి సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నారు.






# తాగునీటి సమస్యలకు చర్యలు చేపట్టాలి

## రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హన్మకొండ మహా:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంపై మండల స్థాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ, విద్య, వైద్య ఆరోగ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి, పోలీస్, రవాణా తదితర శాఖల అధికారుల తో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై ఆయా శాఖల ద్వారా ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాలు, కొనసాగుతున్న పనుల పురోగతిపై అధికారులు వివరాలు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకమైన, సమర్థ వంతమైన పాలన అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. పది ముఖ్య అంశాలతో రూపొందించిన ఈ కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 12 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలను ముందుగానే గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రాలలో కాకతీయ మెడికల్ కళాశాల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు తుదిదశకు చేరుకున్న వాటిని త్వరగా పూర్తి చేసి గృహ ప్రవేశాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన కొంతమంది లబ్ధిదారులు ఇంకా మార్కింగ్ చేయించుకోలేదని, వారు వెంటనే మార్కింగ్ చేసుకుని పనులు ప్రారంభించాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత ఏప్రిల్‌లో మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తానన్నారు. 2026–27 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెరగాలన్నారు. గ్రామాల్లో చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలకు చెందిన డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేయాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. త్వరలో సర్పంచులు, ఉప సర్పంచులకు హెల్మెట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలని మంత్రి కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. కార్యక్రమం లక్ష్యాలు, అమలు విధానాలను జిల్లా పరిషత్ సీఈవో శేషాద్రి వివరించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఎస్ఈ చలమారెడ్డి, డీఈ గాయత్రి, డీఈవో గిరిరాజ్ గౌడ్, డీఆర్‌డీఓ మేన శ్రీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, రవాణా శాఖ డిటిసి సురేష్ రెడ్డి, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి తదితరులు, వివిధ గ్రామాల సర్పంచులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో విజయ్ కుమార్, పాలక మండలి చైర్మన్లు, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎల్కతుర్తిలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన జెండర్ రిసోర్స్ భవనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని అన్నారు. పర్యావరణానికి ముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించే ఉద్దేశంతో మహిళా సంఘాల ద్వారా స్టీల్ బ్యాంకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్టీల్ బ్యాంకులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజా పాలన ప్రభుత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ మేన శ్రీను, ఇతర అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జనాభా గణన-2027 నిర్వహణకు అధికారులకు మూడు రోజుల శిక్షణ

**హన్మకొండ మహా:** దేశవ్యాప్తంగా నిర్వహించబడనున్న జనాభా గణన–2027 కార్యక్రమంలో భాగంగా జిల్లా, డివిజన్, మండల స్థాయి జనాభా గణన అధికారులతో పాటు వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ జిల్లా ప్రధాన జనాభా గణన అధికారి చాహత్ బాజ్ పాయి మంగళవారం ప్రారంభించారు. దేశంలో నిర్వహించబడుతున్న 16వ జనాభా గణన ఇదే కాగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్ట మొదటి జనాభా గణన కావడం విశేషమని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. జిల్లాలో అలాగే వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో జనాభా గణనను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలు, బాధ్యతలపై అధికారులకు ఈ శిక్షణలో సమగ్ర అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా జనాభా గణన ముఖ్య ఉద్దేశాలు, లక్ష్యాల ను వివరించారు. జనాభా గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించ బడుతుందని తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్‌లిస్టింగ్) మరియు గృహాల గణన నిర్వహించబడుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ దశ మే 11, 2026న ప్రారంభమై జూన్ 9, 2026 వరకు కొనసాగుతుంది. రెండవ దశలో జనాభా గణన (పాపులేషన్ ఎన్యుమరేషన్) ప్రక్రియ ఫిబ్రవరి 2027లో నిర్వహించబడుతుంది. మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారు. ఈసారి జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.



మొదటి దశలో నిర్వహించబడే ఇళ్ల జాబితా మరియు గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగు నీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని ఈ శిక్షణలో వివరించనున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి బి. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖల అధికారుల బాధ్యతలను వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జనాభా గణన విభాగం హైదరాబాద్‌కు చెందిన సంయుక్త సంచాలకులు డి. సుబ్బరాజు, గణాంక అధికారి ఎస్. సతీష్ మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా రెవెన్యూ అధికారి, డీఎఫ్ఓ, ఆర్డీఓలు, వరంగల్ మహానగర పాలక సంస్థ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటున్నారు.

## మహిళలు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

### లైన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామనర్సయ్య



**తొర్రూరు, మహా:** మహిళలు సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని తొర్రూరు లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నరసయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో సోమవారం ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి,ఎస్టిఐ రజిత రెడ్డి, మహిళా సిబ్బంది ఎం.ఆమని లను సన్మానించి పండ్లు, బహుమతులు,రోహిత్ పిల్లల హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు సిస్టర్స్ కవిత, నవ్య,ఆమని,ఇద్దరు ఆయా వర్కర్స్ లక్ష్మి,ఉమ లను సన్మానించి చీరలను బహుమతిగా అందించి, హాస్పిటల్ కు వచ్చిన మహిళలందరికీ పండ్లలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. సేవా కార్యక్రమాలలో మహిళలు ముందుండాలన్నారు.ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ దామెర సరేష్,క్లబ్ సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి,క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 10 వ తరగతి విద్యార్థులకు ఘన వేడుకోలు

### విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలి

### ఎంఈఓ శ్రీదేవి,హెచ్ఎం వేణు మాధవరెడ్డి

**తొర్రూరు మహా:** దంతాలపల్లి పాఠశాలలో పదో తరగతి ( ఎస్ ఎస్ సి ) విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వేణుమాధవ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులు రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సమగ్రంగా సిద్ధమవ్వాలని సూచించారు. క్రమశిక్షణ, కృషి మరియు పట్టుదలతో చదివితే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలను ఎదుర్కొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీదేవి హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు తమకు పాఠశాలతో ఉన్న అనుబంధాన్ని పంచుకోవడంజరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకన్న , పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ టి సురేందర్ గుప్తా , పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు ఏ శ్రీదేవి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు




**హన్మకొండ మహా:** హన్మకొండ లోని మాస్టర్ జి డిగ్రీ కాలేజీ, పింగిలి డిగ్రీ కాలేజీలలో నిర్వహించిన నార్కోటిక్స్ డ్రగ్స్ పై ప్రత్యేక అధికారి గిరిధర్ ఐ పి ఎస్ ఈ సదస్సులో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ అందరిని కలుసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది. యువత సమాజానికి భవిష్యత్తు. మీలో ప్రతి ఒక్కరు మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలి. అయితే ఈ లక్ష్యాలను నాశనం చేసే ఒక పెద్ద ప్రమాదం మారక ద్రవ్యాలు (డ్రగ్స్). డ్రగ్స్ మొదట్లో సరదాగా లేదా ఒత్తిడి తగ్గించుకోవడానికి తీసుకుంటారు అని కొందరు భావిస్తారు. కానీ ఒక్కసారి అలవాటు పడితే అది శరీరాన్ని, మనసును, కుటుంబాన్ని, భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తుంది. డ్రగ్స్ వాడటం వల్ల ఆరోగ్య సమస్యలు, మానసిక సమస్యలు, చదువులో వెనుకబడటం వంటి అనేక సమస్యలు వస్తాయి. డ్రగ్స్ వాడకం చట్ట విరుద్ధం కూడా. డ్రగ్స్‌కు సంబంధించి ఎవరైనా పట్టుబడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు. విద్యార్థులారా, జీవితంలో విజయాన్ని సాధించాలంటే కష్టపడి చదవడం, మంచి లక్ష్యాలు పెట్టుకోవడం మరియు మంచి స్నేహితులను ఎంచుకోవడం చాలా అవసరం. ఎవరు డ్రగ్స్ తీసుకోవాలని ప్రలోభపెట్టినా ధైర్యంగా “లేదు” అని చెప్పండి. మీ స్నేహితుల్లో లేదా పరిసరాల్లో ఎవరికైనా డ్రగ్స్ అలవాటు ఉందని గమనిస్తే వెంటనే ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వండి. అది వారి జీవితాన్ని కాపాడినట్టే అవుతుంది. మీరు ఆరోగ్యంగా, మంచి మార్గంలో ముందుకు సాగితేనే కుటుంబం, దేశం అభివృద్ధి చెందుతుంది. అందుకే డ్రగ్స్ అనే ప్రమాదం నుండి దూరంగా ఉండండి. మీ కలలను సాధించడానికి కృషి చేయండి. ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన కాలేజీ యాజమాన్యానికి, పాల్గొన్న ప్రతి విద్యార్థికి నా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ జి డిగ్రీ కళాశాల చైర్మన్ మరియు ప్రిన్సిపల్ అలాగే హనుమకొండ ఏసీపీ నరసింహారావు, సుబేదారి ఇన్స్పెక్టర్ ఏం రంజిత్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్లు వెంకన్న, మహేందర్ రెడ్డి, ఫణి, సోనీ లు పాల్గొన్నారు.



# అమ్మ విలువ చాటి చెప్పిన నాటిక స్త్రీ మాత్రే నమః

**తొర్రూరు, మహా:** ప్రతి స్త్రీ మూర్తి మాతృమూర్తి అవుతుందని మగాడు అమ్మ ప్రేమను పంచ లేడని ఇది తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఆ బాధ్యతను తెలియజేసిన ప్రేక్షకులను కట్టిపడేసిన నాటిక స్త్రీ మాత్రే నమః ఈ నాటిక మూల కథ పూర్ణిమ తిమ్మరాజు రచన దర్శకత్వం ఉదయ భాగవతుల నిర్వహించగా ఈనాటిక ప్రేక్షకులను అమ్మ విలువ తెలుసుకునేల చేసింది. చైతన్య కళా సమైక్య తొర్రూర్ ఆధ్వర్యంలో 14 జాతీయ తెలుగు ఆహ్వానిత నాటిక ప్రదర్శనలు సోమవారం రాత్రి కళావేదికపై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమం అధ్యక్షులు మన్నూరు ఉమా ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ముందుగా సంస్థ సభ్యుడు గజ్జల ఉపేంద్ర చారి మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటక సమాజాన్ని బ్రతికిస్తున్నది ప్రోత్సహిస్తున్నది జిల్లాలో చైతన్య కళా సమాఖ్య మాత్రమే అని అన్నారు వరంగల్ జిల్లాలో మొదటగా భారతీయ నాటక కళాపరిషత్ అయితే మహబూబాబాద్ జిల్లాలో కళా సమాఖ్య అని చెప్పటంలో ఇంత గర్వకారణం అని



అన్నారు. బుల్లితెర వెండితెరలపై మనం చూసే సినిమాలు గానీ సీరియల్ గానీ అందులో నటీనటులు పలుసార్లు నటించాల్సి వస్తుందని అదే నాటికలు ప్రేక్షకుల ముందు నటీనటులు వారి పాత్రలలో లీనమై వ్యక్తి కట్టిస్తారని అప్పుడే ప్రేక్షకులు హృదయాలలో చిరస్థాయిగా పోతారని అన్నారు. ఈ నాటిక పోటీలు నిర్వహించడం ఎంతో వ్యయ ప్రయాసలకు కూడుకున్నదని నాటిక ప్రదర్శనలకు రెండు నెలల శ్రమ చేయాల్సి వస్తుందని ఇంత ఆదరణ పొందడానికి కారణం ప్రేక్షకులు దాతలు కళాపోషకులు కళాభిమానులేనని ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న వారికి సభాముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. మహిళ ప్రేక్షకులను ప్రోత్సహించడానికి పట్టణంలోని దీపా ఫ్యాషన్స్ ఆధ్వర్యంలో లక్కీ డీప్ నిర్వహించి ఇద్దరు మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా దీప ఫ్యాషన్స్ అధినేత దీపా అనిల్ కుమార్ మాట్లాడుతూ నాటక సమాజాన్ని బ్రతికించడానికి సంస్థ సభ్యులు సమీకృతంగా చేస్తున్న కృషి ఎంత అభినందనీయమని ఒక రెండు గంటల పాటు ప్రేక్షకులను ఆలోచింపజేసే నాటికలను ప్రదర్శించడం నాటక ప్రదర్శనలో ఉన్న గొప్పదనాన్ని ఆస్వాదించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు మన్నూరు ఉమా వర్కింగ్ ప్రెసిడెంట్ అసోసియేట్ ప్రెసిడెంట్ మంగళంపల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు కల్వకులను జనార్దన్ రాజు పట్నంషెట్టి శ్రీశైలం ,ప్రధాన కార్యదర్శి పినాకపాణి, కోశాధికారి గడల శ్రీనివాస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బుధారపు శ్రీనివాస్ సాహిత్య కార్యదర్శి ఇమ్మడి రాంబాబు, వార్డు కౌన్సిలర్ నాటిక వారితోషిక దాత ముద్దసాని సురేష్,చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షులు ఆకుల సదానందం సంస్థ సభ్యులు మయూరి వెంకన్న, గాండ్ల వెంకన్న , రామగిరి ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

**హన్మకొండ మహా:** వరంగల్ కమిషనరేట్ సిటీ ఆర్మూడ్ విభాగంలో సిటీ గార్డ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకట్ రెడ్డి, మధ్యాహ్నం కాజీపేట ప్రాంతంలోని ఫాతిమా జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడటంతో, స్థానికులు వెంకట రెడ్డిని



చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలిం చగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతి చెందిన కానిస్టేబుల్ కు భార్య, కుమారుడు ఉన్నారు. ఈ సందర్బంగా పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## స్పోర్ట్స్ పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాల దరఖాస్తులకు ఆహ్వానం

**హన్మకొండ మహా:** హనుమకొండ జిల్లాలోని స్పోర్ట్స్ పాఠశాలలో నాలుగవ తరగతి ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థుల తల్లిదండ్రులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని హసన్‌పర్తి మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ తెలిపారు. ఫిబ్రవరి 26 వ తేదీ నుండి మార్చి 12వ తేదీ వరకు ఆన్లైన్‌లో దరఖాస్తులు స్వీకరించబడతాయి. ఆసక్తి గల అభ్యర్థులు https://tgss.telangana.gov.in అనే లింక్ ను ఓపెన్ చేసి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రవేశాలకు 01-09-2017 నుండి 31-08-2018 మధ్య జన్మించిన విద్యార్థులు మాత్రమే అర్హులు. ఈ తేదీలకు ముందు లేదా తరువాత జన్మించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులవుతారు. దరఖాస్తు చేసిన విద్యార్థులకు మార్చి 13 నుండి 17 వరకు మండల స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహించబడతాయి. అనంతరం మార్చి 28 నుండి ఏప్రిల్ 1 వరకు జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహించి స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాలు కల్పిస్తారు. అందువల్ల క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను గుర్తించి, సంబంధిత ఉపాధ్యాయుల ప్రధానోపాధ్యాయులు వారి తల్లిదండ్రులకు తగిన సూచనలు చేసి ఆన్లైన్ దరఖాస్తులు చేయించేందుకు సహకరించాలని మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.



# హసన్పర్తిలో తాగునీటి కష్టాలు

## ఖాళీ బిందెలతో మహిళల రాస్తారోకో



**హన్మకొండ మహా:** వేసవి కాలం ప్రారంభ దశలోనే హసన్ పర్తి ప్రజలకు తాగునీటి సరఫరా లేక చుక్కలు చూపిస్తున్నారు. మంచినీటి సమస్య తీవ్రరూపం దాల్చడంతో విసిగిపోయిన స్థానిక మహిళలు మంగళవారం ఉదయం ఖాళీ బిందెలతో హనుమకొండ–కరీంనగర్ జాతీయ రహదారి పై ఖాళీ బిందెలతో బైఠాయించారు. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వారానికి ఒకసారి మాత్రమే నల్లా నీళ్లు వదులు తుంటే తమ అవసరాలు ఎలా తీరుతాయని మహిళలు అధికారులను నిలదీశారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. “మార్చి నెలలోనే పరిస్థితి ఇలా ఉంటే, ఎండలు ముదిరితే మా గతేంటి?” అని ఆందోళన వ్యక్తం చేశారు. రాస్తారోకో సమాచారం అందుకున్న హసన్ పర్తి ఎస్సై దేవేందర్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని మహిళలతో మాట్లాడి సమస్య తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వర్క్ ఇన్స్పెక్టర్ సురేందర్ తో ఫోన్లో మాట్లాడి, తక్షణమే నీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. శాశ్వత పరిష్కారం లభించే వరకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని సూచించారు. ఎస్సై హామీతో మహిళలు తమ ఆందోళనను విరమించారు. పోలీసుల చొరవతో తక్షణ ఉపశమనం కోసం అధికారులు ట్యాంకర్ ద్వారా నీటిని పంపిణీ చేశారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి హసన్ పర్తిలో నీటి ఎద్దడి తలెత్తకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# వ్యభిచార కేంద్రంపై పోలీసుల దాడి



**హన్మకొండ మహా:** హనుమకొండ సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్క్యూట్ హౌస్ రోడ్డులో గల ఓ అద్దె ఇంట్లో సాగుతున్న వ్యభిచార కేంద్రంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. పేదరికాన్ని ఆసరాగా చేసుకుని ఇద్దరు బాధితులతో వ్యభిచారం నిర్వహిస్తున్న వేలేరు మండలం సదాశపల్లికి చెందిన తిమ్మపురం లలితను, విటులు పున్నం రాజు, సయ్యం అరుణ్ కుమార్ ను పోలీసులు పట్టుకున్నారు. ఏసీపీ మధుసూదన్ పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, ఎస్ఐ ఉప్పలయ్య బృందం ఈ దాడిని చేపట్టారు. నిందితుల నుంచి 14,100 రూపాయల నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, 14 కాండోమ్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. విముక్తి కలిగించిన బాధితులతో పాటు నిందితులను తదుపరి చర్యల నిమిత్తం స్థానిక పోలీసులకు అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు.



# ఏఐసీసీ అధ్యక్షుడిని కలిసిన వరంగల్ ఎంపీ

**మహా వరంగల్ బ్యూరో:** న్యూఢిల్లీలో మల్లికార్జున ఖర్గే ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా పార్టీ సీనియర్ నాయకురాలు ఎర్రబెల్లి స్వర్ణను ఏఐసీసీ అధిష్ఠానం నియమిం చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తో కలిసి ఎర్రబెల్లి స్వర్ణ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఎర్రబెల్లి స్వర్ణ తెలిపారు. తెలంగాణలో మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసు కెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. సందర్భంగా పార్టీ బలోపేతం, మహిళా కాంగ్రెస్ కార్యకలా పాలను మరింత విస్తరించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమా లపై సుదీర్ఘంగా చర్చించారు.

# హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ అభివృద్ధి



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగాపని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా అభివృద్ధిపై దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్‌ను అభివృద్ధి పరచాలన్న కృత నిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలులో వేగం పెంచాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టిన వివిధ ప్రగతి పనులు వచ్చే జూన్ 2వ తేదీ కల్లా పూర్తి కావాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు నిర్విరామంగా పనిచేయాలని సూచించారు. భద్రకాళి ఆలయ అభివృద్ధి పనులు, భధ్రకాళి చెరువు డీ సిల్టేషన్ అంశాలకు సంబంధించి ఆలయ మాడవీధులలో కృష్ణశిలతో నిర్మాణం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రకాళి చెరువు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఇన్ ఫాల్ అవుట్ ఫాల్ విషయంలో భూ సేకరణను వేగవంతం చేయాలన్నారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా శంకుస్థాపన చేసి గాలికి వదిలేసిన వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేశామని జూన్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఆసుపత్రి నిర్మాణ పనులు, ఆసుపత్రి సామగ్రి ఏర్పాటు, డాక్టర్ల నుంచి మొత్తం సిబ్బంది నియామకానికి సత్వరమే కార్యాచరణను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డుకు అదేవిధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. వరంగల్ పట్టణంలో 5,257 కోట్ల రూపాయిలతో చేపట్టే భూ గర్భ డ్రైనేజీ పనులకు సంబంధించి వెంటనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి వచ్చేనెలలో పనులను ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న 2 బిహెచ్‌కే ఇండ్లకు ఈనెల 31లోగా లబ్ధిదారులను ఎంపిక చేసి కేటాయించాలని సూచించారు. 2బిహెచ్‌కే కాలనీల్లో కరెంట్, డ్రైనేజ్, తాగునీరు, రోడ్లు వంటి కనీస సౌకర్యాలను ఆనాటి ప్రభుత్వం విస్మరించిందని తక్షణమే ఆయా కాలనీల్లో కనీస వసతుల ఏర్పాటు చేయాలని ఇందుకు అవసరమైన బడ్జెట్ ప్రతపాదనలు పంపిస్తే నిధుల మంజూరు చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే లు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాగరాజు, నాయిని రాజేందర్, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

**హన్మకొండ మహా:** విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై హాసన్ పర్తి, వంగపహాడ్, మల్లారెడ్డిపల్లి, నాగారం గ్రామలలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం స్థానిక సీఐ చేరాలు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఖాజిపేట ఏసీపీ పి. ప్రశాంత్ రెడ్డి, ఈగల్ ఫోర్స్ తెలంగాణ టీమ్ ఏసిపి నర్సింగరావు హాజరై మాట్లాడారు... గుడుంబా, బెల్లం, గంజాయి, డ్రగ్స్ వినియోగించడం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు పదార్థాలు జీవితాన్ని నాశనం చేస్తాయని డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలన్నారు. డ్రగ్స్ అనే మహమ్మారీ యువత భవిష్యత్తులో నాశనం చేస్తుందని హెచ్చరించారు. గంజాయి విక్రయం, వినియోగంపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. గ్రామంలో ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలని పిలుపునిచ్చారు. వంగపహాడ్ గ్రామంలోని ప్రధాన కూడలిలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి నిర్వహించినందుకు స్థానిక ప్రజలు పోలీస్ అధికారులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాసన్ పర్తి సిఐ చేరాలు, ఎస్సై రవి, దేవేందర్ లు రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎక్సైజ్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, ప్రభుత్వ పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

